₹30

నవంబర్ - 202

DECCAN LAND, HYDERABAD

111

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక





- తెలంగాణకు హరిత నిధి : ముఖ్యమంత్రి కేసీఆర్
- అర్బన్ ప్లానింగ్‌తో సమ్మిళితమయ్యే పరిసర వ్యవస్థ
- రోబోటిక్ టెక్నాలజీ!!
- రాతి చిత్రాలు - తెలంగాణ



ISSN 2581-3188




# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 10 సంచిక: 3 పేజీలు: 60

నవంబర్ - 2021



సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**కట్టా ప్రభాకర్**

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**సయ్యద్ జైబర్ భాష**
9030626288

ఫొటోగ్రాఫర్
**టి.స్వామి**
8374995555



ముఖచిత్రం
**నలందా మహావిహార**

layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
ఆజామాబాద్, హైదరాబాద్-500 020.


కార్యాలయ చిరునామా



DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029.
TELANGANA
Mobile: 9030626288
Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com



**కృతజ్ఞతలు**
దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు
సలహాలు, సూచనలు అందించిన
వివిధ రంగాల నిపుణులకు మా కృతజ్ఞతలు.

# లోపలి పేజీల్లో...



అర్బన్ ప్లానింగ్‌తో
సమ్మిళితమయ్యే
పరిసర వ్యవస్థ




తెలంగాణకు
హరిత నిధి:
ముఖ్యమంత్రి
కేసీఆర్


| | | |
|---|---|---|
| సిద్ధప్ప వరకవి | డా॥ బి.వి.ఎన్.స్వామి | 6 |
| ప్రజల భాగస్వామ్యం ప్రభుత్వ పారదర్శకత (ఎడిటోరియల్) | ఎం. వేదకుమార్ | 7 |
| ఆవరణ వ్యవస్థ - పరస్పర సంబంధాలు | డా॥ ఆర్. సీతారామారావు | 9 |
| విందులు, విలాసాల 'జల్సాఘర్' ఆరాం మంజిల్ | పరవస్తు లోకేశ్వర్ | 11 |
| కుర్మారి తొండయచోడుని పావగల్లు శాసనం | ఈమని శివనాగిరెడ్డి | 13 |
| నదీజలాల పరిరక్షణ అందరి బాధ్యత | ఎసికె. శ్రీహరి | 16 |
| రాతి చిత్రాలు - తెలంగాణ | డా॥ బండి మురళీధర్‌రెడ్డి | 17 |
| అర్బన్ ప్లానింగ్‌తో సమ్మిళితమయ్యే పరిసర వ్యవస్థ | డా॥ సంఘమిత్ర బసు | 20 |
| ప్రాచీన విశ్వవిద్యాలయం నలందా మహావిహార | సువేగా | 25 |
| 365 రోజులు గ్రీన్ చాలెంజ్ | దక్కన్ న్యూస్ | 32 |
| తెలంగాణకు హరిత నిధి | కట్టా ప్రభాకర్ | 33 |
| ఎఫ్‌జిహెచ్ స్మారక సమావేశం | దక్కన్ న్యూస్ | 39 |
| ఓజారిలు, దోక్రా శిల్పకళ ఒక పరిశీలన | నాగజాయ సూరేపల్లి | 40 |
| రోబోటిక్ టెక్నాలజీ!! | పుట్టా పెద్దఓబులేసు | 43 |
| కొలిపాక తీర్థం భాగ్యనగరమా, శాపగ్రస్త పురమా? | శ్రీరామోజు హరగోపాల్ | 46 |
| తీర్పుల్లో మొదటి ఉర్దూ కవిత | మంగారి రాజేందర్ (జింబో) | 48 |
| ప్రకృతివరణంకు దారితీసిన పరిస్థితులు | డా॥ లచ్చయ్య గాండ్ల | 50 |
| సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం | డా॥ ఖాదర్‌వలి | 54 |
| తేనెగుళ్ళు | బాలచెలిమి | 57 |


'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను పర్యావరణ, వారసత్వ సంపద, జీవవైవిధ్య అభిప్రాయ వేదికగా, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# ఆవరణ వ్యవస్థలు - మానవ వ్యవస్థలు - పరస్పర సంబంధాలు

"We need an earth - wisdom revolution, not an infromation revolution" పర్యావరణం గురించి మూడు దశాబ్దాలుగా అధ్యయనం చేసిన శాస్త్రవేత్త చెప్పిన మాట ఇది. సమాచార విప్లవం కాదు కావలసింది, భూవిజ్ఞాన విప్లవం అని అనటంలోనే శాస్త్రవేత్త సూచించదలచిన అర్థం, ప్రాధ్యానం ఏమిటో తెలుస్తుంది. పర్యావరణ పరంగా తలెత్తిన సమస్యలు, సంక్షోభాల గురించి ఐదారు దశాబ్దాలుగా వివిధ అను శాసనాలలో అధ్యయనాలు సమస్యను వివరించి, విశ్లేషించటమే కాకుండా పరిమితులకు లోబడి పరిష్కారాలను సూచిస్తున్నాయి. సూచిత పరిష్కారాల మీద వాద, వివాదాలు కూడా కొనసాగుతూనే ఉన్నాయి. అయితే శాస్త్ర సమాజం ఎప్పటికప్పుడు తన ఆందోళనను ప్రపంచం ముందు ప్రకటిస్తూనే ఉన్నది. శాస్త్రం ఆవిష్కరించిన వాటి గురించి అంతగా ఆందోళన చెందేవనిలేదని అభివృద్ధి వాదం, పర్యావరణ వ్యతిరేక వాదం ప్రతివాదనలు వినిపిస్తూనే ఉన్నవి. పర్యావరణం ఎదుర్కొంటున్న సమస్యలు సంక్షోభాలు అర్థం కావాలంటే పర్యావరణ, మానవ వ్యవస్థలు ఏవిధంగా పనిచేస్తాయి. వీటి పరస్పర సంబంధం ఏమిటో తెలును కోవలని ఉంటుంది. అయితే పర్యావరణం గురించి తెలునుకునే ముందుగానే, మానవ వ్యవస్థకు పర్యావరణ వ్యవస్థలకు గల సంపర్కం గురించి కానీ తెలునుకునే ముందు ఒక విషయాన్ని తప్పునిసరిగా జ్ఞావకం తెచ్చుకోవాలి. మానవాళి ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభాలకు తేలికైన పరిష్కారాలు అంత సులభంగా దొరకవు అనేదే ఆ విషయం. "There are no easy or simple solutions to the environmental problems and challenges we face. We will never have a scientific certainityor agreement about what we should do because science provides us with probabilities, not certainities, and advances through continuous controversy" దీని సారాంశం ఏమంటే మానవులుగా మనం ఎదుర్కొంటున్న సమస్యల విషయంగా శాస్త్ర సమాజం నిశ్చల నిశ్చితత్వాలను గానీ, ఒప్పందాన్నీ, హామీనివ్వదు. శాస్త్రం, సంభావ్యతలను అందిస్తుంది. నిశ్చితాలను కాదు. ఈ సంభావ్యతల ద్వారా నిరంతర వివాదంతో శాస్త్రం పురోగమిస్తుంది. అందువల్లనే శాస్త్రం ఏం చేయాలి? ఎట్లా వర్తించాలి అనేది చెప్పినా, సూచించినా అంతిమంగా అది సమస్త మానవాళి ఆచరణ మీదనే పరిష్కారం ఆధారపడి ఉంటుంది. ఈ అవగాహన ఉండటం వలన శాస్త్రం ఆవిష్కరించే వాస్తవాల కంటే, సత్యాలకంటే అవిష్కృత అంశాల మీద మానవాళి వర్తించటం అనేది ప్రాతిపదికగా మారుతుందని భావించాలి.



**ఆవరణ వ్యవస్థలు (Eco Systems):**

పర్యావరణం అనగానే మన చుట్టూ ఉన్న పరిసరాలు అని అర్థమవుతుంది. ఇదొక వ్యవస్థ. ఈ వ్యవస్థలు వనరులను కల్పిస్తాయి. ఈ వ్యవస్థలో జాతులు లేదా సమూహాలు లేదా సమాజాలు, జనాభా లేదా సంతతి, జీవులతో కూడి ఉంటుంది. ఇవి మూడు విధాలుగా ఉంటాయి.

**ఒకటి : ఉత్పత్తి దారులు (Producers)**

**రెండు : వినియోగదారులు (Consumers)**

**మూడు : విచ్ఛిన్న కారులు (Decomposers)**

పర్యావరణ వ్యవస్థలు కొన్ని రకాల మార్పులకు గురవుతూ ఉంటాయి. ఈ మార్పులు జననం ఖ్యాగతి శీలత, పురోవృద్ధి, పరిణామాల ద్వారా సంభవిస్తుంటాయి. పర్యావరణ వ్యవస్థ ప్రాథమికంగా శక్తి ప్రవాహం మీద ఆధారపడి పనిచేస్తుంది. ఈ శక్తి ప్రవాహానికి మూలం సూర్యరశ్మి లేదా సూర్యకాంతి. ఆవరణ వ్యవస్థలోని వనరులు రెండు విధాలుగా అంటే పదార్థ వనరులు గాను, శక్తి వనరులు గాను ఉంటాయి. పదార్థవనరులు నిర్జీవ, జీవ వనరులుగా ఉండవచ్చు. ఈ నిర్జీవ వనరులు పునరుత్పత్తి చెందలేని ఖనిజాలుగాను, పునరుత్పత్తి చెందగల గాలి, నీరు, నేలగాను ఉండవచ్చు. అదేవిధంగా జీవ వనరులు భౌమ వ్యవస్థలుగాను అనగా, ఎడారులు, పచ్చిక బయళ్ళు, అడవులుగాను మరియు జల వ్యవస్థలుగా అంటే సముద్రాలు, సరస్సులు, ప్రవాహాలు, చిత్తడి నేలలుగాను ఉంటాయి.

భౌమవ్యవస్థలో ఆహార ఉత్పత్తికి పంటలు, ఇతర జీవరాశిగాను చేపలుగానూ ఉంటాయి. పంటల వృద్ధి క్షయాలు వాతావరణ పరిస్థితులు క్రిమికీటకాలు నివారణ, నియంత్రణపై ఆధారపడి ఉంటాయి. అందువల్ల ఇది కూడా మరో విధంగా వాతావరణ మార్పులకు కారణమై జీవవైవిధ్యం తగ్గేందుకు దోహదకారికావచ్చు. ఇక శక్తి వనరులు శక్తిని అందిస్తాయి. పునరుత్పత్తి చెందగల